గవర్నమెంట్ఆఫ్ఎన్సిటిఢిల్లీ మరియు యితరులు

వర్సెస్

దినేష్కుమార్మరియు యితరులు

(సివిల్అప్పీల్ సంఖ్య 3151/ 2023)

A 28 ఏప్రిల్2023

(ఎం.ఆర్. షామరియుసి. టి. రవికుమార్, జె.జె.)

భూసేకరణ, పునరావాసం, పునరావాసంలోన్యాయమైనపరిహారం,

పారదర్శకతచట్టం, 2013: సెక్షన్24(2) –

C *భూసేకరణగడువుముగిసిందనిభావించినప్పుడు- సెక్షన్24(2)*

దృష్ట్యాభూమికిసంబంధించినభూసేకరణప్రక్రియగడువుముగిసిందనిప్రక

టించాలనికోరుతూరిట్పిటిషనర్దాఖలుచేసినరిట్పిటిషన్-

దావాభూమికినష్టపరిహారంచెల్లించలేదనేకారణంతోభూసేకరణగడువుము

గిసిందనిహైకోర్టుఅభిప్రాయపడింది-

- వివాదాస్పదభూమినిస్వాధీనంచేసుకోవడం

D *31.12.2013* నపంచనామా వ్రాయడం

ద్వారాభూములుతీసుకున్నారు- సెక్షన్*24 (2)* ప్రకారం భూసేకరణ

కాలదోషం పట్టింది అనిచెప్పడానికి, ఈ కోర్టు యిచ్చిన

ఇండోర్డెవలప్మెంట్అథారిటీ తీర్పు ప్రకారం

స్వాధీనంచేసుకోకపోవడంమరియునష్టపరిహారంచెల్లించకపోవడంఅనేరెం

డుషరతులనుసంతృప్తిపరచాలి- అందువల్ల, సెక్షన్*24 (2)*

లోనిరెండుఅంశాలలోఒకదాన్నినెరవేర్చకపోతే,

స్వాధీనంలోఏటువంటిలోపంఉండదనిభావించబడదు. - కావున

హైకోర్టుఉత్తర్వులనురద్దుచేశారు – భూసేకరణచట్టం, *1894.*

ఇండోర్డెవలప్మెంట్అథారిటీవర్సెస్మనోహర్లాల్ మరియు

యితరులు **(2020) 8 ఎస్సిసి129; [2020]**

(3) SCR 1 – <u>**కేస్లారిఫరెన్స్**</u>

E **[2020] (3) ఎస్.సి.ఆర్1 తరువాత పేరా 4**

సివిల్అప్పీల్ అధికార పరిధి: సివిల్అప్పీల్నెం.3151/ 2023.

ది.06.07.2018 నఢిల్లీలోనిహైకోర్టుజిడబ్ల్యూపీసీనెం.4954 ఆఫ్2016 లోఇచ్చినతీర్పు, ఉత్తర్వుల పై ప్రస్తుత అప్పీలు దాఖలుచేశారు.

శ్రీమతిప్రాచీబాజ్పాయ్, అప్పీలుదారుల న్యాయవాది.

జస్వంత్సింగ్రావత్, వీరేందర్సింగ్తోమర్, శ్రీమతిఇక్షితాపరిహార్, శ్రీమతిమనికాత్రిపాఠి, అశుతోష్కౌశిక్, ప్రతివాదుల తరుపున న్యాయవాదులు

H

848

గవర్నమెంట్ఆఫ్ఎన్సిటిఢిల్లీమరియు యితరులు వర్సెస్ దినేష్కుమార్శర్మరియు యితరులు. 849

తీర్పుచెప్పిన న్యాయమూర్తి:

ఎ. **ఎం.ఆర్.షా, జె.**

1. తప్పుడుతీర్పుతోబాధపడటంమరియుఅసంతృప్తిచెందడం

రిట్పిటిషన్(సి) నెంబరు4954 ఆఫ్2016, లోన్యూఢిల్లీలోనిఢిల్లీహైకోర్టు న్యాయమైననష్టపరిహారంమరియుభూసేకరణలోపారదర్శకత, పునరావాసమరియుపునరావాసచట్టం, 2013 (ఇకపైదీనిని "చట్టం, 2013"గా ప్రస్తావిస్తాము) లోని సెక్షన్ 24(2) ప్రకారం భూసేకరణ సమస్యాత్మక భూమి యొక్క సేకరణ గడువు ముగిసినట్లుగా భావించాలని తెలుపుతూ సదరు రిట్ పిటీషనర్ కు అనుకూలంగా యిచ్చిన ప్రశ్నార్ధకమైన తీర్పుపై అసంతృప్తితో ఢిల్లీ ఎన్.సి.టి ప్రభుత్వం ప్రస్తుత అప్పీల్ దాఖలుచేసింది.

2. పిటిషనర్(లు) తరఫునహాజరైనన్యాయవాది వాదనల ప్రకారం ది.31.12.2013 న ప్రశ్నార్ధకమైన భూమిని స్వాధీనం చేసుకున్నారని, అందువల్ల, యీ న్యాయస్థానము **ఇండోర్డెవలప్మెంట్అథారిటీ వర్సెస్ మనోహర్లాల్మరియు యితరులు (2020) 8 ఎస్సిసి129 లో** యిచ్చిన తీర్పులో పేర్కొన్నట్లు, చట్టం 2013. లోని సెక్షన్ 24(2) ప్రకారం సదరు భూసేకరణ, లోపంగా భావించరాదని తెలిపారు. .

2.1 మరోవైపు, ఒరిజినల్రిట్పిటిషనర్ లోనిపిటీషనర్ – ప్రతివాది నెం.1 తరఫునవాదించినపండితన్యాయవాది తన వాదనలో, సదరు భూమి వాస్తవ/భౌతికస్వాధీనముఒరిజినల్రిట్పిటిషనర్వద్దఉందని, అప్పిలు దారులు పేర్కొన్న స్వాధీనం కేవలం కాగిత పూర్వకమైనదని, వాస్తవంగా ది.31.12.2013 న సదరు భూమిని స్వాధీనం చేసుకున్నారని భావించినా, అంతకుముందేచట్టం, 2013 అమల్లోకి వచ్చిందని, సదరు భూమికి నష్టపరిహారం యివ్వనందువల్ల, స్వాధీనం చేసుకోకపోవడం వల్ల, సదరు భూసేకరణ ప్రక్రియ ముగిసివేయబడినట్లుగా భావించాలని రిట్ పిటీషన్ లో హైకోర్ట్ యిచ్చిన తీర్పు సరయినదేనని తెలిపారు.

3. హైకోర్టుఇచ్చినతీర్పు, ఉత్తర్వులనుపరిశీలిస్తే ది.31.12.2013 నపిటిషనర్లతరఫునఆభూమినిస్వాధీనంచేసుకున్నట్లు తెలుస్తోంది. ఈచట్టం2013, ది.01.01.2014 నుంచిఅమల్లోకివచ్చింది. అందువల్ల, చట్టం, 2013 అమల్లోకివచ్చినతేదీనాటికే భూమినిస్వాధీనంచేసుకున్నారు.

3.1 ఒరిజినల్రిట్పిటిషనర్ - ప్రతివాదినెం.1 తరఫున వాదనల ప్రకారం సదరు భూమిని కేవలంకాగితపుస్వాధీనాన్నిమాత్రమే

తీసుకున్నరని,వాస్తవ/భౌతికస్వాధీనాన్నితీసుకోలేదనే వాదనకు సంభంధించి, ప్రశ్నార్థకమైనభూమిని వ్రాసిన పంచనామా ద్వారా స్వాధీనం చేసుకున్నారు. సదరు పంచనామా ద్వారా భూమి స్వాధీనం, దాని చట్టబద్ధమైన స్వాధీనంగా భావించాలని **ఇండోర్డివలప్మెంట్అథారిటీ(పైన పేర్కొన్న) తీర్పులో యీ న్యాస్యస్థానము చెప్పిన విషయాన్ని మనము గమనంలో వుంచుకోవాలి. అంతే కాకుండా** హైకోర్టుకూడా31.12.2013 నభూమినిస్వాధీనంచేసుకున్నవిషయాన్ని తోసిపుచ్చకుండాఈవ్యవహారంపైముందుకువెళ్లింది. కానీ సదరు భూమికి నష్టపరిహారం రిట్ పిటీషనర్ కు చెల్లించలేదని, చట్టం, 2013 లోనిసెక్షన్24 (2) లోనిరెండు ముఖ్య అంశాలలోఒకదాన్నినెరవేర్చక పోవడంవల్ల,

ప్రశ్నార్థకమైనభూమికిసంబంధించిభూసేకరణగడువుముగిసినట్లుహైకోర్టు ప్రకటించింది. కానీ యిక్కడ ముఖ్య విషయం యేమంటే, హైకోర్ట్ చెప్పిన సదరు కారణాలు న్యాయ సమ్మతమైనవి కాదు. అవి **ఇండోర్డివలప్మెంట్అథారిటీ(పైన పేర్కొన్న) తీర్పులో చెప్పిన దానికి భిన్నంగా వున్నాయి.** సదరు తీర్పు ప్రకారం చట్టం, 2013

లోనిసెక్షన్24 (2) అమలుచేయడానికి రెండు ముఖ్య అంశాలు వుండాలి. ఒకటి సదరు భూమిని స్వాధీనం చేసుకోకపోడం మరియు రెండవది సదరు భూమికి నష్టపరిహారం యివ్వకపోవడం. ఆ రెండు ముక్య అంశాలు అమలు లేనప్పుడు మాత్రమే సదరు భూసేకరణ ప్రక్రియ చెల్లుబాటుకాదని చెప్పాలి. కేవలం ఒక్క ముఖ్య అంశం అమలుచేయనంత మాత్రాన సదరు భూసేకరణ, చట్టం, 2013 లోనిసెక్షన్24 (2) ప్రకారం లోపభూతంగా వున్నదని చెప్పలేము.

4. అందువల్ల పైన పేర్కొన్న **ఇండోర్డెవలప్మెంట్అథారిటీ(పైన తెలిపిన)**తీర్పులోని న్యాయసూత్రాలను యీ వాజ్యానికి సంభందించిన పరిస్థితులకు అన్వయిస్తే, భూసేకరణను లోపభూయిష్టంగా పరిహనిస్తూ కాలం చెల్లినదిగా భావించాలనిహైకోర్టుఇచ్చినతీర్పు మరియు ఉత్తర్వులు న్యాయసమ్మతమైనవి కావు. కావున దానిని రద్దు చేయడానికి అది అర్హమైనది. అందువల్ల యీ అప్పీలు అప్పీలు దారులకు అనుకూలంగా తీర్పు యివ్వడమైనది. ఖర్చులులేవు.

పెండింగ్లోఉన్నదరఖాస్తులుఏవైనాఉంటే అవి ముగించివేయడమైనది.

[ఎం.ఆర్. షా, జె.]

F

నిధిజైన్ అప్పీలుకుఅనుమతి..

(సహకరించారు: అభిషేక్కుతాప్సింగ్, ఎల్సీఆర్ఏ)

G

H